@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || బుధవారం 31, జూలై 2024 || పేజీలు: 04



# బీఆర్ఎస్ ఖాళీ

## స్వయంగా మాజీ మంత్రి ఆపినా.. కాంగ్రెస్‌లోకి ఆగని వలసలు

- ఝాన్సి రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి ఎర్రబెల్లి ప్రధాన అనుచరుడు
- ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందె యకయ్య, బీఎస్పీ వరంగల్ పంజా కల్పన, గిరిజన యువశక్తి నియోజకవర్గ నాయకులు సురేష్ నాయక్, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు హస్తం గూటికి..
- ఝాన్సి రాజేందర్‌కు గజమాలతో స్వాగతం పలికిన ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందె యకయ్య..

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 30:

నియోజకవర్గంలోని పాలకుర్తి, దేవురుప్పల, కొడకండ్ల, రాయపర్తి, పెద్దవంగర, తొర్రురు పట్టణానికి, చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రధాన అనుచరులు నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరిక మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్లో లో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇ%శీ%న్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన సుమారు 2000 మంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ..ఏ ఎన్నికలు వచ్చినా గెలిచేది నిలిచేది కాంగ్రెస్ పార్టీనేనని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని తెలిపారు, బిఆర్ఎస్ పార్టీని పాలకుర్తి నియోజకవర్గంలో పూర్తిగా భూస్థాపితం చెయ్యాలని అన్నారు, 40 సంవత్సరాలు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కి నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి మిగతా 2లో..





బీఆర్ఎస్ హయాంలో ఎస్టీలకు

## దక్కని న్యాయం

- తన తండ్రి పోడు రైతు కావడంతో చట్టబద్దంగా భూ పట్టా..
- అసెంబ్లీలో విమర్శలకు సీతక్క సమాధానం..

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 30:

కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూముల చట్టాల ద్వారా ఎస్టీలకు 2006లో లబ్ధి చేకూర్చిందని మంత్రి సీతక్క తెలిపారు. తన తండ్రి పోడు రైతని, ఏళ్లుగా పోడు చేసుకుంటూ బతుకునతున్నదని, నేటికీ కొండలు,గట్టల్లోకి వెళ్లి కాయకష్టం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే చట్టబద్దంగా తనతండ్రికి పోడు పట్టా లభించిందే తప్ప.. నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా కావడం వల్ల కాదని అన్నారు. దీనిపై ప్రభాష్యాలు చెప్పేవారు, మిగతా 2లో..



## నేడు గవర్నర్‌గా జిష్ణుదేవ్ శర్మ ప్రమాణం

2

తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు

## కొత్త చైర్మన్

- హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ బి.లోకూర్ నియామకం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 30:

తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియ మితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమిం చింది. ఇంతకు ముందు కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. అయితే సుప్రీం కోర్టు సూచనలతో ఆయన రాజీనామా చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు.. యాదాద్రి, మిగతా 2లో..

వివరాలు 02లో..



## యశస్వినమ్మ బాగున్నవా..

- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- రోడ్ల భవనముల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-జులై30:

పాలకుర్తి నియోజకవర్గలో వివిధ గ్రామాలకు బిటి రోడ్లు, లింక్ రోడ్లు, సేడ్ డ్రైన్లు, అదే విదంగా తొర్రురు మున్సిపాలిటీ హైవే రోడ్డు నుండి మార్కెట్ యార్డ్ వరకే మంజూరు అయినందున దానిని దుబ్బ తండా వరకు మంజూరు చేయాలని, మరియు తొర్రురు పట్టణంలో ఉన్న పురాతనమైన భవనాన్ని తొలగించి మున్సిపాలిటీ భవనం నిర్మించుటకు మున్సిపాలిటీ తీర్మానం చెయ్యడం జరిగింది, పైన పేర్కొన్న అన్ని పనులకు నిధులు కేటాయించాలని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి మంత్రి కోమటిరెడ్డినీ కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి వెంటనే నిధుల మంజూరుకు తప్పకుండా కృషి చేస్తానని మంత్రివర్యులు శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్‌వి కొత్త డ్రామాలు

- ఎమ్మెల్యేల యూటర్న్ అంటూ ప్రచారం
- అలాంటిదేమీ లేదు.. మరికొందరు చేరుతారు
- పొంగులేటి, కోమటిరెడ్డి ధీమా
- బిఆర్ఎస్ డ్రామాలను నమ్మరన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

2

## రైతు ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం




రెండో విడత రుణమాఫీ ప్రారంభించిన సీఎం రేవంత్

6,40,223 మందికి

రూ. 6190.01 కోట్లు రిలీజ్

గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ. 14లక్షల కోట్లు ఎగవేత..

2



## ప్రకృతి ప్రకోపం..

- కేరళపై విరుచుకుపడ్డ జలప్రళయం
- మట్టిచరియలు విరిగిపడి 123 మంది దుర్మరణం
- దాదాపు 130 మందికి గాయాలు, 90మంది ఆచూకీ గల్లంతు
- బురదలో ఇరుక్కుపోయిన వందలాది మంది..
- భారీ వర్షాలకు వయనాడ్ అతలాకుతలం

2



